


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్    ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.
గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 06    పౌర్ణమి
సంచిక : 06    డిసెంబర్ 19, 2021

## నేపథ్యం
## నిత్య సత్యాలు శ్రీ సార్

| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | http://saimastersevatrust.org/Speeches/Steps%20for%20Seeing%20Baba%20in%20All%20024.mp3<br><br>“ఎన్ని శాస్త్రాలు చదివినా, ఎన్నో స్తోత్రాలు చదివినా మనం చెయ్యాల్సింది ఒక్కటే. అందరిలో ఆయనను (సద్గురువును) చూడు, అన్ని జీవులలో ఆయన సర్వాంతర్యామి అని గుర్తించు, అన్ని చోట్ల ఉన్నాడు. పీట, చెక్క, కొయ్యలు, రాళ్లు రప్పలు, మట్టి, గాలి ఇందుగలడందు లేడని సందేహము వలదు అంతటా ఉన్నాడని గుర్తిస్తుండాలి. ఆ గుర్తింపు మనకు కలిగితే మొదటి మెట్టు కలిగినట్లే!” అంటూ ఎలా చెయ్యాలో, చేస్తే ఏమవుతుందో సార్ విశదీకరించారు. |
|---|---|



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

**చిన్మయ వ్యాపితం సర్వం త్రైలోక్యం సచరాచరం|**
**అసిత్వం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః ||**

భావము: చరాచరాత్మకమగు ముల్లోకములన్నియు దేనిచే వ్యాపించబడి వున్నవో అట్టి చైతన్యమయుడవు నీవెప్పుడు అయియేవున్నావు, అని చెప్పుటయేగాక శిష్యునకు అనుభవమును ప్రసాదించిన గురువునకు నమస్కారము.




సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ సమాధి వద్ద పిల్లలు, పెద్దలు కలిసి సామూహిక పూజ చేసిన అనంతరం



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

**చదువరులకు విజ్ఞప్తి: ఆడియో వినుటకు అండర్లైన్ చేసి వున్న ఆ సెక్షన్ underlined టైటిల్స్ లను క్లిక్ చేయండి.**

# విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 3 |
| 2 | సార్ తో (శివ డైరీ) విషయాలు | 7 |
| 3 | భక్తుల అనుభవాలు | 14 |
| 4 | మహాత్ముల వాక్యాలు | 32 |



## సంపాదకీయం

### నిత్య సత్యుడు - మార్గదర్శి


శ్రీ సుబ్బరామయ్య సార్ 'శ్రీమాస్టారుగారి బోధామృతం' (పేజీ 199) లో వ్రాస్తూ "**భగవంతుడు విశ్వప్రేరణాధికుడు. విశ్వాన్ని తన ఇచ్ఛానుసారం నడిపించేవాడు. అంతా ఆయన ప్రేరణవల్లనే జరుగుతుంది**. ఈ భావం తగినంత లోతుగా హృదయగతమయితే ఇక మనం చేసేదేమీ ఉండదు. ఆ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

పరమేశ్వరుని శక్తిని అత్యంత కుతూహలముతోను, ఆశ్చర్యముతోను గమనిస్తూ విశ్చలంగా అలా కూర్చోనుండి పోవడమే జరిగేది. ఎవరినీ తప్పు పట్టలేము. సర్వప్రేరణాధికుని చేతిలో - అవతలి వారు కీలుబొమ్మలు మాత్రమే. సర్వేశ్వరుడు ఆడించినట్లు ఆడడం తప్ప మరేమీ చేయలేరు” అని చెపుతారు.

అంతేగాక సద్గురువు సచ్చిదానంద స్వరూపుడు. అంటే అన్ని కాలాల యందు చైతన్య స్వరూపుడై ఆనంద రూపుడుగా ఉంటారని అర్థం. చైతన్యమంటే తనంత తానుగా మార్పులు చేసుకోగలిగినది.

మరి మనం చేసే పనులన్నీ మనం అలోచించి చేస్తున్నాము కదా! మరి భగవంతుడు ఎలా చేస్తున్నాడు? మనం చేసుకున్న పనులకు చెడ్డ ఫలితాలు వచ్చినప్పుడు మనం బాధ పడుతున్నాము. భగవంతునిలో భాగమైన మనం బాధపడినప్పుడు సద్గురువు ఆనంద స్వరూపుడు ఎలా అవగలడు?

మాస్టారు గారు సాయి మాస్టర్ ప్రవచనములు అనే గ్రంధములో "మరుపే మరణం" అని చెపుతారు. ఏమిటా మరుపు? భగవంతుడు లేదా సద్గురువు తప్ప అన్యమేదీ లేదు అనేది గుర్తు లేకపోవటమే ఆ మరుపు. అంతేగాక సద్గురువు శక్తి, చైతన్యముల కలయిక. సామాన్యంగా శక్తి అంటే అమ్మవారు అనే భావనతోనే ఉంటాము. కానీ ఆ శక్తి / అమ్మవారు వలననే మనము చూడగలుగుతున్నాము, చదవగలుగుతున్నాము. ఏ పని చేయాలన్నా చేయగలిగితే మనకు అమ్మ కృప ఉన్నట్టే! అలాగైతే మనం తప్పుడు పనులు చేసి భగవంతుని మీద పెట్టేస్తే మనకు చెడ్డ ఫలితాలు రావుగా అంటే తప్పేమి ఉంది? అంటే ఆలా చేస్తే మనకు మరుపు దృఢపడి దుఃఖంలో మునిగిపోతాము. అందువలన మనం సద్గురువును నిరంతరం

అన్నింటిలోనూ వెతుకుతూ ఆయన సన్నిధిని అనుభవించాలి. అటువంటి సన్నిధి గురించి భరద్వాజ మాస్టారు గారు ధ్యానయోగ సర్వస్వములో “ఇప్పుడు” అనే అధ్యాయంలో ఈ విధంగా చెపుతారు.
“మనలోని 'నేను' అనేది ఎలా ఉంటుంది ? దాన్ని ఎలా గుర్తించాలి? "అది దేహం కాదు. నామరూప రహితమైన ప్రాణశక్తి” అనేవి concepts (భావాలు మాత్రమే) దానిని అనుభవంలో గుర్తించేదెలా?

చుట్టూ చరాచరజగత్తును కంటితో చూస్తూంటాము. మనం కుర్చీలో కూర్చొని వుండటాన్నీ, నేలమీద పడుకుని వుండటాన్నీ, నడుస్తూండటాన్నీ మనస్సుతో చూస్తుంటాము. మనస్సు బాగుండటాన్నీ, బాగుండక పోవటాన్నీ, విసుగ్గా వుండటాన్ని గమనిస్తుంటాము. అట్లా గమనించేది మనస్సు కాజాలదు. మనస్సు చూడబడేది. దాన్ని చూచేది. దాని కన్యమైనదిగా వుండాలి. దానికేపేరూ పెట్టనవసరము లేదు. పేరు చెప్పినందువల్ల అనుభవం రాదు. అనుభవం వచ్చాక పేరుతో పనిలేదు.

ఈ చూచేదాని రూపం చూపే, చూడడమనే క్రియే! దాన్ని గుర్తించడమంటే ఇది మనలోని చూపుగా గుర్తించడమే. ఆ చూపునే చూస్తూ వుండడాన్నే దానిపై శ్రద్ధనంతటినీ కేంద్రీకరించి అనుభవించటమే 'నేను' ను గుర్తించడం. స్థిరము, సుఖము అయిన ఆసనములో కూర్చుని కళ్ళు తెరచి వుంచి కనిపించే వస్తువులను చూడకుండా చూడడం అనే క్రియను గమనించాలి. మొదట మనం కూర్చొన్నట్లు బాగా తీవ్రమైన గుర్తింపు కలుగుతుంది. తర్వాత ఆ విషయాన్ని గుర్తించడం లోపల జరగడాన్ని తదేకంగా గుర్తిస్తూండడమే చేయవలసింది. చేతులు తేలికగా చిన్ముద్ర

ధరించినా, లేక రెండు చేతుల వ్రేళ్ళు కలిపినా, మెలివేసినా ఇంకా దోహదంగా ఉంటుంది”.


సద్గురువు మనలో అట్టి “భగవంతుని కర్తృత్వము - ప్రేరణ - అమ్మవారి శక్తి” పై ఎరుకను కలిగించి, ఆ ఎరుక సహజసిద్ధం అయ్యే రీతి మనకు దివ్యానుభవాలను ప్రసాదిస్తూ మనలను “మరుపు - దు:ఖం” నుండి దూరం చేసి “ఆనందము - తృప్తి శాంతులతో” జీవించేటట్లు నడిపిస్తారు.

మనలను ఆ విరూపాక్షుని సన్నిధి అనుభవించటానికి సద్గురు శ్రీ సుబ్బరామయ్య సార్ నిత్యసత్యుడై మనందరికీ ఎన్నో దివ్యానుభవాలతో బోధిస్తూ మనలను సన్మార్గములో నడిపిస్తున్నారు. శ్రీ సార్ భౌతికంగా మన ముందు ఉన్నప్పుడు - చైతన్య రూపులుగాను మనలను నడిపించే తీరు బహువిధాలు.

- భక్తులకు స్వప్న దర్శనాలిస్తూ వారు సాధన నుండి ఎక్కడ ప్రక్క ద్రోవ పడుతున్నారో చెపుతూ వారిని సరైన మార్గంలో నడుపుతున్నారు.
- భక్తులు చేసే మంచి పనులను ప్రోత్సహిస్తూ ఆయన చూస్తున్నారని స్వప్న దర్శనాలు ఇస్తున్నారు.
- భక్తులు తలుచుకున్న, తలుచుకొని సమయంలో కూడా వారికి వచ్చే ఇబ్బందులు, ఆపదలు తొలగిస్తున్నారు.
- భక్తులు కలిసి కట్టుగా ఉండి సేవ చేసుకోవటానికి a) సత్సంగంలో ఫాల్గొనేటట్లు చేస్తున్నారు b) E-Magazine నడుపుతున్నారు. c ) గొలగమూడిలో ఒక లేఔట్ లో ప్రక్క ప్రక్కన స్థలాలు ఇప్పించారు.








- భక్తులకు వచ్చే ఇబ్బందులన్నిటి ద్వారా గొప్ప బోధ చేసి నడిపిస్తున్నారు. జీవితానుభావముల ద్వారా భోధ - సన్మార్గ వర్తనులను చేస్తున్నారు.
- ఆత్మప్రేరణ ద్వారా నిరంతర నిర్నిద్రులై పలుకుతున్నారు.

- ప్రసాద్

ఈ నెల సంచిక ద్వారా శ్రీ సుబ్బరామయ్య సార్ సమాధి అనంతరం తరువాత నిత్యసత్యుడై ఇచ్చిన అనుభవాలను ఇక్క పొందు పరుస్తున్నాము.

# శ్రీ సార్ సన్నిధి: సాయి శివ డైరి

**శివ అనుభవాలు, స్వప్న దర్శనాలు సందేశాలు (శ్రీ సుబ్బరామయ్య సార్ భౌతికంగా మనమధ్య ఉన్నపుడు)**

10-06-04 ఈ రోజు ఉదయం సార్ స్వప్న దర్శనం ఇచ్చారు. కలలో సత్సంగంలో లాగే సార్ దగ్గర అందరం కూర్చుని ఉన్నాము. సార్ నాతో "మాస్టారు అంతటా ఉన్న చైతన్యాన్ని గురించి చెప్పిన వాటిల్లో నీకు నచ్చినది ఏదైనా ఒకటి చెప్పు" అన్నారు. అప్పుడు సార్ ధ్యాన యోగ సర్వస్వంలో ఒకచోట మాస్టారు చెప్పింది చెప్పమంటారా ? అన్నాను. "ఆ చెప్పు" అన్నారు సార్. వెంటనే "అంతా భగవంతుడే. అంతా ఆయన సంకల్పం వల్లనే జరుగుతోంది..." అన్న చాప్టర్ నోటికి రావడంతో అది చెప్పాను. ఇంకా సార్ ఏదో చెప్పారు. కానీ స్వప్నం అంతరించాక గుర్తురాలేదు.

అయ్యో ! రోజూ ఇంతకు మునుపు, ఈ చాప్టర్ మరియు "మనోనిగ్రహం" అనే చాప్టర్ చదువుకునే వాడిని. ఇప్పుడు అసలు తలుచుకోవడం లేదు. అనుకున్నాను. తర్వాత డిపార్ట్మెంట్ కి వెళ్లి రావడం, ఆ రోజంతా మనసు

ఎంతో అస్తవ్యస్తంగా గందరగోళం గా ఉండడం రాత్రి సత్సంగంలో అనుకోకుండా “ధ్యానయోగసర్వస్వం” చదివించారు. అప్పటికి కానీ మనసు స్థిమితపడక, కేవలం మాస్టారు “ధ్యానయోగసర్వస్వం” లో చైతన్యం గురించి ఆ చాప్టర్లో వివరించినది హృదయగతము అయితే తప్ప, ఆ భావాలు బలపడితే తప్ప, మిగిలిన ఏ బలహీనతలు పోవనీ దానికి మార్గం తెలియజేశారు. నా ప్రార్థనతో నిమిత్తం లేకుండా, నేను ఎంతో హీనంగా ప్రవర్తిస్తున్నా, సార్ కలలో ముందుగా దర్శనమిచ్చి హెచ్చరించడం, దానికి సొల్యూషన్ ఏమిటో చెప్పారు. ఎంత దయ ? అయినా నేను తగిన శ్రద్ధ వహించక ఆదేశాన్ని, అర్ధాన్ని గుర్తించడానికి ప్రయత్నించక అడవిగాచిన వెన్నెల లాగా చేశాను.

13- 06-04 నిన్న పొద్దున్న గొలగమూడి వచ్చాను. సార్ ని ను చూడగానే ఎంతో ఆశ్చర్యపోయాను! కారణం సరిగ్గా నాకు స్వప్నంలో దర్శనమిచ్చినట్లు గానే పూర్తిగా షేవ్ చేసి కొత్తగా కనిపించారు. నిద్ర లేచాక కూడా సార్ రూపం ఈ సారి ఎంతో స్పష్టంగా గుర్తుంది. మల్ల మల్ల జ్ఞాపకం వచ్చింది. ఆరోజు సత్సంగం అప్పుడు కూడా జ్ఞాపకం వచ్చింది. ఆ రూపం ఎప్పుడూ చూసే విధంగా లేదు. పోయినసారి, క్రిందటి వారం గొలగమూడి వచ్చినప్పుడు కూడా మామూలుగానే గడ్డం తోనే ఉన్నారు. ఈ సారి కలలో దర్శనమిచ్చినట్లుగా బాగా షేవ్ చేసేసి ఉన్నారు ఇప్పుడు! ఈసారి ఎంతో ప్రేమగా ఎప్పటి లాగానే ఉన్నారు. క్రిందటి సారి వచ్చినప్పుడు IISc లోని ఇద్దరు మిత్రులతో కలసి వచ్చినప్పుడు ఎందుకో కానీ చాలా డిఫరెంట్ గా ముభావకంగా ఉన్నట్లు అనిపించింది. అలిగినట్లు అనిపించింది. ఈసారి అన్నయ్య ఒక్కడివే వచ్చావు కదా అన్నాడు. అవును అన్నాను. అప్పుడు


ఈసారికి పోయినసారి కి సార్ ఎంత డిఫరెంట్ గా ఉన్నారో అని అన్నయ్య అన్నాడు. ఉదయం ప్రూఫ్ రీడింగ్ స్మృతి మాత్ర ప్రసన్నుడు అనే పుస్తకం కొంత చేయించారు. తరువాత సాయి లీలామృతం ఓల్డ్ ఎడిషన్ ప్రింటింగ్ గురించి ఫోన్ చేయమన్నారు. మాస్టారి లీలలు విజయవాడ వారు చెప్పినవి వ్రాసి సంతకాలు తీసుకోమన్నారు. ఈవినింగ్ హోమియో డిస్పెన్సరీ చూసుకోమన్నారు. కావున సత్సంగానికి పోలేదు. డాక్టర్ గారు వచ్చారు.

18-06-2004 నిన్ననో లేక మొన్ననో సార్ స్వప్న దర్శనమిచ్చారు. అనారోగ్యంతో సార్ ఉన్నట్లు నేను అది చూసి ఏడుస్తున్నట్లు దర్శనం అయినది. ఈరోజు అన్నయ్యకు ఫోన్ చేసి సార్ ఆరోగ్యం ఎలా ఉంది ? అని అడిగాను. ఇప్పుడు బాగానే ఉంది, తగ్గిపోయింది, 2 రోజుల క్రితం బాగా జలుబు చేసి ఒకటే ముక్కు కారడం. స్వామితో స్వామి ఇట్లా ఎందుకు చేస్తున్నావు? అని అడిగారట. పంచదార వ్యామోహం పోగొట్టారు అట. ఇప్పుడు పంచదార కూడా తినడం మానివేశారట.

21-04-2004 నిన్న రాత్రి కలలో ఇద్దరు అమ్మాయిల వ్యామోహంలో చిక్కి ఉన్నాను. అలాగే కాలం గడిచిపోతోంది. సుబ్బరామయ్య సార్ వచ్చి ఏదో హెచ్చరించారు. ఆ విధంగా తప్పులు జరగకుండా ఆపారు. వెంటనే వారిని విడిచి వచ్చేశాను. దానితో వ్యామోహం తొలగిపోయి సార్ కృపవలన అలా జరిగినందుకు కృతజ్ఞత హృదయంనుంచి ఉప్పొంగి ఏడుస్తూ ఆనందభాష్పాలుతో కలలోనే “గురు మహిమ గురు మహిమ అనంతమైనది గురు మహిమ” అనే పాట పాడుతున్నాను.








22-04-2004 16th శుక్రవారం ఉదయం తెల్లవారుజామున శ్రీ సుబ్బరామయ్య సార్ కలలో కనిపించి గొలగమూడి రమ్మని, శ్రీనివాస ప్రసాద్ గారు వెళుతున్నట్లు వారితో నన్ను కూడా సరదాగా రమ్మని చెప్పారు. వచ్చి వారం రోజులు ఉండి పనయ్యాక వెళ్ళమని చెప్పారు. దీనికి ముందు సార్ లెటర్ లో మా సెలవులు ఎప్పటి నుండి ఎప్పటి వరకు అనేది వెంటనే లెటర్లో వ్రాయమని, దానిలోనే “నాకు ఫోన్ చేసే అవకాశం ఉంటే నెంబరు ఏ టైం కు చేయాలి” మొదలగు వివరాలు రాయమని వ్రాశారు. దానికి రిప్లై నేను రాస్తూ నాకు సెలవులు ఎప్పటి నుండి ఎప్పటి వరకు అనేది “ఇది మా ఇష్టం మీద ఆధారపడి ఉంటుంది. ఎప్పుడైనా గైడ్ ని అడిగి రావచ్చు” అని రాశాను. [ఆ లెటర్ మళ్లీ తిరిగి దానికి సార్ రాసిన ఉత్తరం ఈ క్రింద (శివ డైరీలో) జతచేయబడి ఉన్నాయి. స్వప్నదర్శనం సమయానికి మరలా తిరిగి సార్ రాసిన ఉత్తరం చేరలేదు. ఫోన్ కూడా చేయలేదు.]

2 వారాల క్రితం సార్ బ్రహ్మంగారి ఆరాధన రాబోతోందని ఈ సంవత్సరం కూడా భిక్ష చేయాలని ఉందని కాజువల్గా ఉత్సాహవంతులు శివ లాంటి వాళ్లు వస్తే వెళ్దామని ఉంది అన్నారట. శ్రీనివాస్ ప్రసాద్ గారు అప్పుడు ఎంత వరకు ఇది నిజం అవుతుందో అని నాతో చెప్పలేదట. సార్ పాంప్లెట్స్, లెటర్లో వ్రాసింది ఇంకా అందలేదు. నేను అసలు అప్పుడు వెళ్ళే ఉద్దేశమే లేదు. అటువంటిది కలలో కనిపించి రమ్మని చెప్పడం, మా గైడ్ పర్మిషన్ ఇవ్వడం, వెళ్లడం జరిగింది. ప్రసాద్ గారిని అడిగితే రావాలి అనిపించడం లేదని చెప్పారు. కానీ వారు కూడా బయలుదేరి వచ్చారు. బిక్ష కార్యక్రమమే కాకుండా, బుక్స్ అన్ని బస్తాల లోనివి కౌంట్ చేసి అవి లెక్క తేల్చాలని అది ఎప్పటి నుండో పెండింగ్ పడి ఉందని, అది అయ్యాకనే నన్ను వెళ్ళమని చెప్పారు. 20 సాయంత్రం కి అది అయ్యాక రాత్రికి వెళ్ళమని చెప్పారు.

3-05-2002 కలలో సద్గురు శ్రీ దర్గా స్వామి ఫోన్లో చెబుతున్నారు. “అవి ఇవి తినడం మానెయ్యి. రోజు గంటసేపు ప్రదక్షిణలు చెయ్యి. సత్సంగానికి ఇష్టం వచ్చినప్పుడు వెళ్లడం కాదు. కరెక్ట్ గా టైం కి వెళ్ళాలి” అని. శ్రీ సుబ్బరామయ్య సారు ఆ కలలోనే సత్సంగం చేస్తున్నట్లు కనిపించింది. అదే కలలో తర్వాత ఒక అవధూత స్త్రీ కనిపించారు. వారిని నేను కలలోనే వెంకయ్య స్వామి అని అనుకుంటున్నాను. ఆవిడ మాట కూడా వెంకయ్య స్వామి లాగానే ఉంది. కానీ అసలు స్త్రీని స్వామి అని ఎలా అనుకున్నాను? మరి తెలియదు. అప్పుడు స్వామి చెప్పారు. “అంతకంతకూ పనిష్మెంట్ పెరుగుతూనే ఉంటాయి కానీ వదిలేది లేదు” అన్నారు.

03-06-2003 శ్రీ సుబ్బరామయ్య సారు కలలో “పారాయణ ఎట్టి పరిస్థితుల్లోనూ మానకూడదు” అని హెచ్చరించారు. మాస్టర్స్ అడ్మిషన్ ఇంటర్వ్యూ కి అటెండ్ అవ్వడానికి రూర్కీ కి వెళ్ళినప్పుడు పారాయణం పుస్తకాలు తీసుకు వెళ్ళ లేదు. అందువల్ల పారాయణ చెయ్యట్లేదు. ఆ టైంలో సార్ పై హెచ్చరిక చేశారు.

02-05-2003 కలలో టీవీ చూస్తూ ఎగ్జామ్ కి వెళ్లడం లేట్ అయింది. అక్కడనుండి లేచాక కూడా అటు ఇటు తిరుగుతూ ఇంకా ఒక గంట మాత్రమే పరీక్షలు రాయడానికి (పూర్తవడానికి) మిగిలి ఉందనగా వెళ్లాను. “DBMS” అండ్ “CMC” రెండు ఒకేసారి వ్రాయాలి, గంటలో. సరే ఏదో ఒకటి నింపితే పాస్ చేస్తారు కదా. గబగబా వ్రాద్దామని DBMS రాశాను. టైం అయిపోయింది రెండు ప్రశ్నలకు సమాధానాలు రాశాను. పేపర్

వాళ్ళకి ఇచ్చి బయటకు వచ్చాక గుర్తువచ్చింది. CMC అసలు చేయలేదని. Fail అయ్యానని శ్రీ సుబ్బరామయ్య సార్ కలలోనే చెప్తున్నారు. “మనకు ఇచ్చిన డ్యూటీ చదువుకోవడం, Perfect గా శక్తినంతా వినియోగించి చేయాలి” అని చెప్పారు.

20/12/2002: నిన్న రాత్రి గొలగమూడి లో అవధూత అమ్మ స్వప్నంలో దర్శనమిచ్చారు. వారు నా మనసులోనివి, జరిగినవి చెప్పడంతో వెంటనే సర్వజ్ఞులని అతి స్పష్టంగా తెలియజేయడంతో నేను వెంటనే అమ్మకు సాష్టాంగ నమస్కారం చేసి కాళ్ళు నొక్క నారంభించాను (సేవ చేయడం). ఇంతలో ఎవరో సత్సంగ సభ్యులు ప్రశ్నించడంతో వారికి నేను అవధూత అమ్మ గొప్పతనం వివరిస్తున్నాను. అమ్మ చూడటానికి అలా కనిపించినా వారు ఎంత కృషితో సాధన చేసి ఆలోచనలన్నీ పోగొట్టుకున్నారు, వ్యామోహాలను వదిలించుకుని ఉంటారో అని చెబుతున్నాను. కొంతసేపటికి శ్రీ సుబ్బరామయ్య సార్ వచ్చి నాతో ఏ నియమాలు పాటించినా పాటించకపోయినా అన్నింటికన్నా ముఖ్యమైన నియమం "ఆలోచనలు ఆపటం" చెయ్యి అని చెప్పారు.
నేను కలలో అనుకున్నాను: మనం ఉపన్యాసాలు ఇవ్వటం లోనే గడిచిపోతోంది. ఆచరణ, సాధన లేదు. సార్ ఆచరించి కృతార్థులయ్యారు. నేను కూడా కబుర్లు మాని సార్ చెప్పింది ఆచరించాలి అనుకున్నాను.

21/12/2002: నిన్న రాత్రి సుబ్బరామయ్య సార్ మళ్ళా స్వప్న దర్శనమిచ్చి ఆలోచనల్ని ఎలా ఆపాలో చెప్పారు (చూపించారు). [సాధారణంగా నేను

ఎవరు ఏం చెప్పినా, చేసినా, మాట్లాడుతున్నా నాకున్న కొద్దిపాటి జ్ఞానంతో అది ఎంతవరకు కరెక్టు అనో, ఎటువంటి భావంతో అంటున్నారు అనో ఇలా ఆటోమేటిక్గా ఆలోచిస్తాను] కాబట్టి నేను ఎవరు చెప్తున్నది విన్నా, చూసినా, సంభాషించినా పై రకమైన చాలా ఆలోచనలు కలుగుతాయి. కానీ నిజానికి అది వ్యర్థం వారు ఏ భావంతో అంటే నాకెందుకు? పోనీ వారు ఏ భావంతో అన్నారో తెలుసుకోవడం అసాధ్యం. కారణం నేను నా బుర్రలో నుంచి చూస్తున్నాను కాబట్టి" నా బలహీనతలే కనిపిస్తాయి. అంతేకాక "ఇతరులు చేసే పనులకు ఫలితం వారిపైనే ఉంటుంది. నీవు చేసే పనులకు ఫలితం నీకు ఉంటుంది. తక్కిన ప్రపంచం తలక్రిందులు కానీ దాన్ని లక్ష్యం పెట్టక ఋజుమార్గంలో వెళ్ళు- ఆనందానికి అదే మార్గం" అన్నారు బాబా. అంతేగాక మానసికంగా వారిని విమర్శించిన వాడినై ఎంతో పాపం మూట గట్టుకున్న వాడిని అవుతున్నాను. ఇవన్నీ గుర్తు చేస్తూ, శ్రీ సార్ అలా కాక ఎవరు ఏం చేసినా చెప్పినా నిశ్చింతగా ఏ భావాలు లేక ఉన్నట్టుగా స్వప్నంలో దర్శనమిచ్చారు [ఒక చోట అరుగు మీద కూర్చుని ఉన్నారు. చుట్టూ అందరం కూర్చుని ఉన్నాము] తర్వాత సార్ కూర్చున్న అరుగు ఎదురుగుండా ఉన్న స్థలంలో చాలామంది కలిసి ఫుట్బాల్ ఆడుతున్నాము. ఆ బాల్ చాలా దూరం వెళ్లి మళ్ళీ తిరిగి మేము ఉన్న చోటుకే వచ్చేస్తోంది. నేనా బాల్ కోసం వెళుతూ ఒక చోట అంతకు కొద్ది ముందే సిమెంట్ తో కట్టిన స్లోప్ గా ఉన్న దాని మీద కాలు వేయడంతో సిమెంటు కొంత పోయింది. నేను వెంటనే సార్ వైపు చూశాను. సార్ ఏమి పర్వాలేదు లే అన్నట్లు సైగ చేశారు.

## భక్తుల అనుభవాలు

ఓం నారాయణ - ఆది నారాయణ

**సమాధి అనంతరం అనుభవాలు:**

**Aug 2021:** "గొలగమూడిలో ఎప్పుడూ వెళ్ళని ఒక ప్రదేశానికి మరి కొద్ది మంది గురు బంధువులతో వెళ్ళాము. అక్కడ ఒక క్రొత్త మందిరం (సాయి మాస్టర్ నిలయం వంటిది) మంచి డిజైన్ అండ్ serene సరౌండింగ్స్ తో నిర్మించబడి ఉన్నదానికి ఫస్ట్ టైం దర్శించాను. ఎంతో ప్రశాంత వాతావరణం. ఒక పెద్ద రావిచెట్టు, చెప్పుల స్టాండ్ వద్ద చెప్పులు విడిచి ప్రాంగణంలో నిలబడి అక్కడ ఆ నిర్మాణం రావడానికి కారణాన్ని గూర్చి అనుకుంటున్నాం: సాయి లీలామృతంలో మాస్టారు "ఆత్మజ్ఞాని ఎక్కడైనా కొద్ది క్షణాలు ఉన్నా ఆ స్థలం పరమపవిత్రం అవుతుందని" అన్నట్లుగా సుబ్బరామయ్య సార్ ఇటువైపు ఆ ప్రదేశానికి దగ్గరలో పని ఉండి వచ్చినప్పుడు ఈ స్థలంలో ఆగి వచ్చారట. బ్రహ్మంగారిమఠం లా తరచుగా ఇక్కడికి రానప్పటికీ, చాలా కొద్ది సార్లే వచ్చినప్పటికీ పై కారణంచేత ఆ స్థలం ఎంతో ప్రభావితమై వారి సంకల్పం వల్ల ఆ నిలయం ఏర్పడింది అనుకుంటాను. ఇంతలో ఒక స్లిప్ మీద శ్రీ సుబ్బరామయ్య సార్ చెప్పిన వాక్యాలు, ఎప్పుడూ మనం ఎవరూ వినినవి ఒకరు హైదరాబాదు నుండి వ్రాసి పంపినవి చదివాను. ఆ వ్యక్తి పరిచయస్తులు కాదు. అవి రాసి పంపడానికి కారణం ప్రసాద్ గారు పాంప్లెట్ వేసి అందరికీ డిస్ట్రిబ్యూట్ చేసి ఎవరికైనా సుబ్బరామయ్య సార్ చెప్పిన విషయాలు, వాక్యాలు ఏవైనా గుర్తు ఉంటే దయచేసి రాసి పంపగలరు అని పోస్ట్ చేశారు. ఆ విధంగా వచ్చిన వాటిలో ఇది ఒకటి.

సార్ సమాధి అయిన ఎన్నో సంవత్సరాలు అయిన తర్వాత ప్రసాద్ గారు చెప్పిన విషయాలు కలెక్ట్ చేసేందుకు చేసిన ప్రయత్నం గురించి ఆనందిస్తూ, స్ఫూర్తిని పొందుతూ ఆ స్లిప్ లోని వాక్యాన్ని నేను చదివి దాని గురించి సార్ వివరించి ఉండకపోవడంతో, అప్పటికప్పుడు స్ఫురించిన వివరణ తక్కినవారితో చెబుతున్నాను. కొద్దిసేపటికి సార్ శరీరంతో ఆ ప్రాంగణంలో నేను చెప్పిన దానికి కంటిన్యూషన్ గా చెప్పుకుంటూ వెళ్తున్నారు. ఆ సన్నివేశం ఎంత సహజంగా ఉందంటే (లైవ్లీ గా ఉందంటే) స్వప్నంలో మా అందరికీ కూడా ఏ ఆశ్చర్యమూ, ప్రత్యేక ఉద్రేకమూ లేక అప్పటిదాకా సార్ చెప్పదలచినవి నా ద్వారా చెప్పినట్లు (మైకు ముందు చెపుతున్న వ్యక్తి మాటలే స్పీకర్ నుండి వచ్చినట్లు - ఏ కారణం వల్లనైనా స్పీకర్ / మైకు disconnect అయినా వెంటనే డైరెక్ట్ గా ఆ చెపుతున్న వ్యక్తి వాయిస్ వినిపించినట్లు - ఇక ఆ స్పీకర్ మాధ్యమం లేకుండానే) ఆ తరువాత డైరెక్ట్ గా సార్ శరీరంతో (నోటితో) చెపుతున్నట్లు - వారు అందరిలో, అంతటా ఉన్నారు కాబట్టి సమాధి అనంతరం దర్శనమిచ్చారే? ఇది చాలా గొప్ప విషయం అన్న భావన కూడా రానీయకుండా సార్ కి ఇది సర్వ సామాన్యం, కొద్ది నిమిషాల ముందు దాకా కూడా చెప్పిస్తున్నది వారే, మనందరం ఉన్నది వారి సన్నిధిలోనే! అందరిలో అంతటా ఉన్నారు. ఇప్పుడు కంటికి కనిపిస్తూ చెబుతున్నారు అంతే! అనుకుంటూ సరోజనమ్మ గారిని (బ్రహ్మంగారి మఠంలో ఉంటుంటారు) సార్ ఇటుప్రక్క డైరెక్ట్ గా చెబుతున్నారు, ఇటు టర్న్ అవ్వండి అని సార్ వైపు పాయింట్ అవుట్ చేసి అందరం సార్ చెప్పేది వింటున్నాం. సార్ ఆ వాక్యాలు వివరణ కంప్లీట్ చేసి "ఇలాంటి విషయాలు జ్ఞానేశ్వరి భగవద్గీతలో ఉన్నాయి, అది చదువు" అని చెప్పారు.

**02/03/2021** తెల్లవారుజామున శ్రీ సుబ్బరామయ్య సార్ స్వప్న దర్శనమిచ్చారు. సాయిమాస్టార్ నిలయం ఎదురుగా బావివద్ద అత్తి చెట్టు కన్నా దగ్గర్లో ఉన్న Pin Paper Flowers type చెట్టు పువ్వులు ఎంతో భక్తితో, శ్రద్ధగా పూజచేసే వేషధారణలో (పంచె, కండువా, విభూతి బొట్టు) ఉండి కోస్తున్నారు. నేను కూడా కోయబోవగా, సార్ వద్దని సైగలతో మందలించారు. నేను ఇంకా స్నానం చేయనందున, బహిర్దేశానికి వెళ్లివచ్చిన బట్టలతో ఉన్నందున అన్నారేమోనని బాధపడ్డాను. అది చూసి సార్ నన్ను సరేలే, కోయి పర్వాలేదు అన్నారు. కానీ నేను సార్ ఎంతో భక్తితో వెంకయ్యస్వామి నామస్మరణతో (స్వయంగా వెంకయ్యస్వామికి పూజ చేస్తున్నట్లు) చేసే పని, నేను కేవలం బాధపడుతున్నానని స్వామికి ఇష్టం లేకున్నా చేయనున్నారని కోయకుండా ఉండిపోయాను. సార్ తర్వాత సాయిమాస్టర్ నిలయం గట్టుమీద (వరండాలో) కూర్చుని మాట్లాడటం మొదలు పెట్టారు. **సార్ అడిగిన ప్రశ్న "నువ్వు హృదయపూర్వకంగా సాధ్యమైనంత సమయం మానసికంగా స్వామితో కనెక్ట్ అయి ఉండడానికి ఏది నిన్ను అడ్డుకుంటోంది?"** అని, పక్కనే కూర్చున్న అన్నయ్యను చూపుతూ "ఇతని వల్లా?" అన్నారు. అలా పైకి అడిగారే కానీ నా హృదయంలోనే దానికి సమాధానం చెప్పబట్టి వెంటనే నేను "అయ్యో! దానికి ఎవరు కారణం కాదు సార్. నా బలహీనతలే అడ్డుపడుతున్నాయి" అని బాధతో సార్ కు క్షమాపణ చెప్పాను.

**01/10/21** ఈరోజు తెల్లవారుజామున శ్రీ సుబ్బరామయ్య సార్ స్వప్న దర్శనం ప్రసాదించారు: నేను గొలగమూడి వెళ్లాను. ఉదయం గొలగమూడి చేరగానే సార్ కనబడి, ఆ ట్రిప్ లో మనోవాక్కాయ కర్మలలో ఎటువంటి మార్పులు తెచ్చుకోవాలో, దానికి తగిన సూచనలు summarise చేసినట్లు, నా మనసులో సాధనపై ఎంతో ఉత్సాహము-పట్టుదల పెంచి స్వామికృపకు అర్హుడనయ్యేందుకు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న ఆకాంక్షను (కలలోనే) నాలో రేపారు సార్.

**మరునాటి నుండి** 40 రోజులు "శ్రీసాయిమాస్టర్ బోధామృతం" పారాయణ చేద్దామన్న నిశ్చయానికి రాగా ప్రసాదించిన ఈ స్వప్న సందేశం ద్వారా సార్ ఈ క్రింది అభయమిచ్చినట్లుగా ఉంది: **"ఆనందాశ్రమంగూర్చి చేసే ప్రయత్నం, అందులో భాగంగా ఈ పారాయణ చేయడం నా ప్రత్యక్ష సాన్నిధ్యంలో - ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. నేనే తగిన బోధచేయడం, అవసరమైన మార్పులు తీసుకువస్తూ మార్గదర్శనం చేస్తున్నాను, చేస్తాను"**.

2021 విజయదశమి రోజు రాత్రి సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ సమాధి సన్నిధిలో సత్సంగంలో కూడా **"శ్రమతో సేవ అంటే - మనస్సులో ఆలోచనలు లేకుండా ఉండటం"** అనే విషయాన్ని నొక్కి చెప్పటం పై అభయాన్ని నిరూపించినట్లుగా ఉన్నది!

12/10/21: నిన్న రాత్రి స్వప్నంలో శ్రీ వెంకయ్య స్వామి సమాధి మందిరం వద్ద స్వామి విగ్రహం దేదీప్యమానంగా వెలుగుతూ దర్శనమిచ్చారు. సుబ్బరామయ్య సార్ ధునికి ఇవతల స్వామి విగ్రహానికి ఎదురుగా స్వామి విగ్రహం గురించి, సమాధి మందిరంలోని ప్రత్యేకత (చైతన్య ఘనాయ నమః) స్వామి విగ్రహం విశిష్టత వివరిస్తున్నారు. పై స్వప్నం 12th న బయలుదేరి అంటే ఆ మార్నింగ్ గొలగమూడి డ్రైవ్ చేసుకుని వెళదామని బయలుదేరగా ప్రసాదించిన స్వప్న దర్శనం ద్వారా నేనే తీసుకు వెళుతున్నాను, స్వామి దర్శనం ప్రసాదిస్తున్నాను అని సార్ తెలిపినట్లుగా ఉంది.

**సమాధి అనంతరం లీల- సుబ్బరామయ్య మాస్టర్ సర్వ సమర్థుడు అని మదన్ తన అనుభవాన్ని ఇలా తెలుపుతున్నారు:**

భరద్వాజ మాస్టర్ గారి రచనలు, సుబ్బరామయ్య మాస్టర్ గారి రచనలు చదివాక భగవంతుడు అంటే అప్పటివరకు ఉన్న అపోహలు కొంచెం తొలిగాయి. ఆయన మనకు సర్వకాల సర్వావస్థలయందు తోడు ఉండి మనకు ఏది మంచో అదే చేస్తారు అనే భావం నిదానంగా దృఢ పడసాగింది.

ఒకసారి కుటుంబంలో  బంధువులతో ఆర్థిక లావాదేవీల విషయంలో మనస్పర్ధలు వచ్చాయి. మా వాళ్లు తాడోపేడో తేల్చుకుందాం అంటారు, కానీ నేను కల్పించుకొని ప్రతిదానికి అలా అనడం సబబు కాదు, నేను వెళ్లి మాట్లాడుతాను సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుందాం అని చెప్పాను. నేను మా బంధువులతో (అప్పటివరకు గత కొంతకాలంగా మా కుటుంబంతో మాట్లాడని వారితో) మంచిగా మాట్లాడి వచ్చాను. మూడు నెలలు గడిచినా ఫలితం లేదు. మా కుటుంబంలో నన్ను నిందించడం మొదలుపెట్టారు, మన మంచి తనాన్ని వారు చేతకానితనంగా తీసుకుంటున్నారు అంతా నీవల్లే అని.

అప్పుడు సార్ కి చాలా బాధతో చెప్పుకున్నాను వెంకయ్య స్వామి వారు, మీరు  నా జీవితంలోకి వచ్చాక నా ఆలోచన విధానం మారిపోయింది (అంతకుముందు చాలా ఆవేశం, ఎలాగైనా మాట నెగ్గించుకోవాలి అనే గుణాలు ఎక్కువగా ఉండేవి). మా వాళ్లు నాతోపాటు, నేను నమ్మే మిమ్మల్ని కూడా సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నారు. ఎలాగైనా మీరే మీ సర్వసమర్ధత్వాన్ని నిరూపించుకోవాలి అని ప్రార్థించాను. కానీ ఈ సమస్య పరిష్కారం అవుతుందని కలలో కూడా ఊహించలేదు ఎందుకంటే మనస్పర్ధలు అంతగా పెరిగిపోయాయి.


చాలా చిత్రంగా సుబ్బరామయ్య మాస్టర్ గారు తమ సర్వసమర్ధతను నిరూపించుకున్నారు. నన్ను నమ్మిన వారి కోసం ఏమైనా చేయగలను అని నిరూపించారు. అవతలి వారి హృదయాలను ఎలా ప్రేరేపించారో ఏమోగాని ఊహకందని విధంగా వారు పాత పగలు, పట్టింపులు అన్నీ మరిచిపోయి, మా కుటుంబంతో చక్కగా కలిసిపోయి, మాకు ఇవ్వవలసిన డబ్బులు కూడా ఇచ్చి వేశారు. అప్పటి నుంచి మా కుటుంబంలో కూడా స్వామి వారి మీద, సుబ్బరామయ్య మాస్టర్ మీద నమ్మకం బలపడింది.

"మనకు కష్టాలను(గత కర్మల వలన) కలిగించి, మరలా వాటినుండి తప్పించి, నువ్వు అనుకున్నవన్నీ కాదు, నీకు ఏ సమయంలో ఏది మంచో అదే చేస్తాను, భక్తిశ్రద్ధలు, విశ్వాసము కలిగి ఉండడమే నీ కర్తవ్యం" అని సుబ్బరామయ్య మాస్టర్ తమ లీలా ధ్యేయాన్ని బోధించారనిపిస్తుంది.

16.01.2017, **శ్రీ సుబ్బరామయ్య మాస్టర్- సేవాభాగ్యం**

ఈరోజు కలలో నాకు ఒక అద్భుతమైన అవకాశము కలిగింది. నేను మానసికంగా ఆరాధించే సద్గురు మూర్తి శ్రీ సుబ్బరామయ్య మాస్టారు గారు నాకు కలలో కనిపించి నేను ఎప్పటి నుంచో పరితపించే వారి సేవా కృపను కలిగించారు. నన్ను దగ్గరికి పిలిచి తమకు స్నానం చేయించే మహత్తరమైన అవకాశాన్ని అందించారు. శ్రీ సుబ్బరామయ్య మాస్టారు గారు ఇదే నాకు మొట్టమొదటిసారి కలలో కనిపించడం. నాకు చాలా ఆనందం కలిగింది.

19.05.2019, **శ్రీ సుబ్బరామయ్య మాస్టర్- నిత్యసత్యుడు**



ఈ సంవత్సరం మే నెలలో ఒక శనివారం రోజు నేను, మా తమ్ముడు ఆధ్యాత్మిక విషయాలపై చర్చించుకుంటూ ఉన్నప్పుడు తనకు మహాత్ముల లీలలు (వారికి అంత శక్తి ఎలా వచ్చింది అని) ఇంకా అర్థం కావడం లేదు అని చెప్పాడు. వారి లీలలు అర్థం చేసుకోవాలంటే కూడా మనము అర్హత సాధించాలి, నిత్యమూ మనపై ప్రసరించే వారి కృపను గుర్తించాలంటే వారి చరిత్ర పారాయణ, మననము చేయాలి అని చెబుతూ సుబ్బరామయ్య మాస్టార్ గారి చరిత్ర తీసి కొన్ని లీలలు చదివి వినిపించాను.

అందులో వేణు సార్, సాయి సార్, ప్రసాద్ సార్, శివ సార్, శివ రత్నం గారు ఇంకా మరికొందరి సేవకులకు ఊహకందని విధంగా మాస్టర్ గారు వారి జీవితాలును మార్చారు గనుకనే వారు సుబ్బరామయ్య మాస్టర్ ని అంత గొప్పగా ఆరాధించ గలుగుతున్నారు. మీరు చేసే ప్రతి పని, ప్రతి ఆలోచన అన్నీ నాకు తెలుసు అని వాళ్లకి ఎన్నో అనుభవాలు ఇచ్చారు. అందుకే వారు అంత గొప్పగా విశ్వసించగలుగుతున్నారు అని చెప్పాను.

ఆయన ఇప్పటికీ నిత్యసత్యుడే, సమాధి అనంతరం కూడా ఎన్నో లీలలు చేస్తున్నారు అని మాట్లాడుకున్నాము. కానీ అటువంటి లీలలు మనకు లేవు కదా అనేది మా తమ్ముడి ప్రశ్న? **దానికి సమాధానంగా శ్రీ సుబ్బరామయ్య మాస్టర్ నాటి రాత్రి కలలో కనిపించారు.** కల ఈ విధంగా మొదలయ్యింది.

సార్ సమాధి చెందిన రోజున అక్కడ సమాధి నిర్మించే పనులలో అందరూ బిజీగా ఉన్నారు. నేను కూడా నా వంతు పని చేస్తున్నాను. సమాధి

కార్యక్రమములు అన్ని  పూర్తయ్యాయి. ఆ సాయంత్రం సుబ్బరామయ్య మాస్టర్ వారింటి నుంచి సాయిమాస్టర్ నిలయంకి వస్తున్నారు. దానిని చూచి నేను అందరికీ గట్టిగా చెప్తున్నాను. 'సార్ సమాధి చెందలేదు చూడండి, ప్రత్యక్షంగా ఎలా వస్తున్నారో!' అని ఈ కల ద్వారా మాస్టర్ గారు ఎప్పటికీ నిత్య సత్యుడనే అనే విషయం బోధించారు. పోయేదెక్కడికయ్యా సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఉండేదే కదా! అన్న శ్రీ వెంకయ్య స్వామి వారి మాట అక్షరాల నిజం అనిపిస్తుంది.

## 18.10.2021, శ్రీ సార్ స్వప్న దర్శనం

నిన్న అనగా ఆదివారం 17. 10. 2021 సత్సంగం చాలా అద్భుతంగా జరిగింది. చాలా చక్కటి విషయాలు డిస్కషన్ చేయడం జరిగింది మరుసటి రోజు అనగా సోమవారం నాన్నగారిని హాస్పటల్కి తీసుకెళ్లాలని తొందరగా పడుకుందామని పదిన్నర గంటలకు బెడ్ రూం లోకి వెళ్లాను కానీ ఏవేవో ఆలోచనలు వస్తున్నాయి, నిద్ర సరిగా రావడం లేదు మరలా 11:30 కి లేచి శ్రీ భరద్వాజ మాస్టర్ 13 వ భక్తజన సమ్మేళనం సావనీర్ చదువుతూ ఉన్నాను. నా భార్య నిద్ర లేచి ఇక పడుకో ఉదయాన్నే ప్రయాణం ఉంది కదా అంది. రాత్రి 12:15 కి నిద్రపోతూ ఈ వారం శ్రీ సార్ దివ్య బోధ "శ్రమతో ఆలోచనలు నిలపటం కూడా ఆయన సేవ" అని మననం చేసుకుంటూ ప్రసాద్ సార్ చెప్పినట్టు రెండు నిమిషాలు అయినా నా ఆలోచనలు ఆపుదాం! అని పడుకున్నాను. నాకు తెలియకుండానే నిద్ర లోకి జారుకున్నాను.

శ్రీ సార్ స్వప్న దర్శనం: శ్రీ సార్ ఎంతో ఉషారుగా ఎనర్జిటిక్ గా పనులు చేసుకుంటున్నారు. నేను సార్ దగ్గరికి వెళ్లి నమస్కారం చేసుకొని ఇలా చెబుతున్నాను.

మదన్ : సార్ మీ దగ్గరకు వచ్చింది కష్టాలు తొలగించుకోవడానికి కాదు! (అయ్యో ఏమిటి ఇలా అన్నాను అని మనసులో అనుకొని) సార్ నా ఉద్దేశ్యం కష్టాలు తొలగించుకోవడానికి మాత్రమే కాదు మీరు నన్ను ఉద్ధరించాలి సార్ అని చెప్పాను.

ఇంట్లో నుంచి బయటకి వచ్చిన సార్ దేని కోసమో వెతుకుతూ నా ప్రశ్నకి చక్కటి ఉదాహరణతో సమాధానం చెప్పాలని నీకు ఆ సత్సంగ సభ్యురాలు (పేరు గుర్తు లేదు) గురించి తెలుసా? అని అడిగారు. సార్ నాకు తెలియదు అని చెప్పాను. అంతలో శ్రీ సార్ ఆయనకే గుర్తొచ్చినట్టు, ఓహ్! నువ్వు ఆ అన్నదమ్ముల బ్యాచ్ కదా, ఎలా ఉన్నారు ఆ అన్నదమ్ములు అని అడిగారు. బాగున్నాము సార్ అని చెప్పాను (సార్ కి తెలియనట్టు, నాకు తెలిసినట్టు) ను శ్రీ సార్ ఇలా అన్నారు : 4 శ్వేత విత్తనాలు వేసి వదిలాను అన్నారు.

మరలా సార్ ఇంటి లోపలికి వెళ్లారు. నేను కూడా సార్ ని వెంబడిస్తూనే ఉన్నాను. సార్ నా సంగతి ఏంటి? అని అడిగాను. దానికి శ్రీ సార్ వెలిగిపోతున్న ముఖంతో తల పైకెత్తి నా వైపు చూసి నన్ను ఆటపట్టిస్తున్నట్టు "నీదంతా మోడీ స్టైల్ కదయ్యా" అన్నారు అంతలో నేను అయ్యో సార్ నా గడ్డం, డ్రెస్ చూసి అలా అంటున్నారు ఏమో అని ఉలిక్కిపడి నిద్ర లేచాను.

సమయం చూస్తే ఉదయం ఐదున్నర గంటలు. మనస్సు ఎంతో తేలికగా ఉంది.

నాలుగు శ్వేత విత్తనాలు వదలడం అంటే నలువైపులా స్వచ్ఛమైన మనసున్న మనుషులను తయారు చేసి వదిలాను అన్నారేమో అనిపించింది.

శ్రీ సార్ స్వప్న దర్శనం సుమారు 15 నెలల తర్వాత అంటే మే 2020 తర్వాత ఇవ్వడానికి గల కారణాలు

1. సత్సంగం శ్రద్ధగా విని ఇంపార్టెంట్ పాయింట్స్ నోట్ చేసుకుని, summarize చేశాను. ఇంతకుముందు ఎప్పుడూ అలా చేయలేదు అంటే కొంచెం శ్రమ యాడ్ అయిందన్నమాట దాన్ని శ్రీ సార్ ఆశీర్వదించారు అనిపించింది.
2. రాత్రి నిద్ర రానప్పుడు యూట్యూబ్ ఓపెన్ చేసి అవసరం ఉన్నా లేకపోయినా కొన్ని వీడియోస్ చూసే అలవాటు వద్దనుకొని శ్రీ మాస్టారు భక్తుల అనుభవాలను చదవడం ద్వారా మనసు చికాకుగా ఉండి మానసికంగా శక్తి లేనప్పుడు కూడా తక్కిన విషయాలు కాకుండా మహాత్ముల చరిత్ర పారాయణ చేస్తే నాకు సంతోషము అని ఇంకొకసారి చెప్పారనిపించింది
3. పనిగట్టుకుని ఆలోచనలు ఆపాలి అనే సత్సంగ అ మాటను రెండు నిమిషాలైనా ఆచరించాలి అని సంకల్పం చెప్పుకోవడం కూడా (అంటే మన రెడీనెస్ ని) శ్రీ సార్ ఆశీర్వదించారు అనిపిస్తుంది.

పై పనులు అన్నింటిలోనూ కొంచెం శ్రమ ఉంది అంటే మనం చేసే నిత్య కార్యక్రమాలలో కూడా కొంచెం శ్రమ ని add చేసి చేస్తే ఆయన గొప్పగా తృప్తి పడతారని బోధించారనిపిస్తుంది.

## శ్రీ శ్రీ శ్రీ కంచి పెద్ద స్వామి స్వప్న దర్శనం

నిన్న అనగా 11-12- 2021 నాడు భగవాన్ శ్రీ శ్రీ శ్రీ వెంకయ్య స్వామి ధ్యాన మందిరం, సూళ్లూరుపేట నందు విగ్రహ ప్రతిష్ట ద్వితీయ వార్షికోత్సవం సందర్భముగా పూజలు, ప్రసాద వినియోగం అన్నప్రసాద వితరణ, గ్రామోత్సవము గొప్పగా జరిగాయి. నేను మా నాన్నగారికి ఆరోగ్యం బాగుండాలి అని, శనివారం స్వామి వారి కార్యక్రమాలలో అన్నింటిలో తప్పక పాల్గొనాలి అని నిర్ణయించుకున్నాను. అలాగే శనివారం స్వామివారి కార్యక్రమంలో అన్నింటిలో పాల్గొనే అవకాశం కలిగింది. రాత్రి ఇంటికి వచ్చిన తర్వాత 9:30 గంటల శనివారం ఆన్లైన్ సత్సంగంలో పాల్గొన్నాను, స్వామి వారి పారాయణ మెసేజ్ గ్రూపులో పెట్టి నిద్రపోయాను.

శ్రీ కంచి పెరియవ స్వప్న దర్శనం

అదొక సత్రం, అక్కడ అందరు యాత్రికులు వారి వారి సామాన్లతో బస చేసి ఉన్నారు. మా లగేజ్ బ్యాగ్ ను కూడా మా తమ్ముడు అక్కడ పెట్టి ఉన్నాడు. ఆ సత్రం లో కంచి పెద్ద స్వామి విడిది చేసి ఉన్నారు అనే విషయం మాకు తెలిసి బయటనుంచి సత్రముకు తిరిగి వస్తున్నాము. మా పెద్దబ్బాయి మనో ధ్రువ మాకు చెప్పకుండా ముందుగానే సత్రమునకు వచ్చి ఉన్నాడు. తనకోసం మార్గమంతా వెతికి స్వామి వారి దగ్గర కనపడగానే సంతోషపడి, చెప్పకుండా ముందు ఎందుకు వచ్చావు? ఎప్పుడూ ఇలా చేయకూడదు అని నేను కొంచెం మందలిస్తున్నాను.

స్వామి వారు మా ఇద్దరి వైపు తిరిగి ఏమిటి పిల్లవాడు అల్లరి చేస్తున్నాడా? అని అడిగారు. అవును స్వామి! అని చెప్పాను. ఏమన్నా చదవడం,

రాయడం నేర్చుకున్నాడా? అని శ్రీ స్వామివారు ప్రశ్నించారు. పరవాలేదు స్వామి, మూడవ తరగతి చదువుతున్నాడు కొంచెం చదవడం, రాయడం చేస్తాడు. కానీ ఈయన కంటే ఇంటి దగ్గర ఉండే చిన్న వాడి గురించే కొంచెం దిగులుగా ఉంది స్వామి! అబ్బాయికి మాటలు కూడా ఇంకా సరిగా రావడం లేదు అని చెప్పాను. ఆ తరువాత స్వామి వారు నువ్వు ఏమి చదువుకున్నావు? అని అడిగారు. నేను 'ఎలక్ట్రానిక్స్' అని చెప్పాను, స్వామి వారు వినపడనట్టు ఆ! అన్నారు. మరలా కూడా చెప్పాను అలా నా చేత నాలుగైదు సార్లు చెప్పించారు.

తర్వాత పూర్తిగా "ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్" చదివాను అని చెప్పాను. 'ఎలక్ట్రానిక్స్' అని నేను మొదట్లో చెప్పినది సరిగా వినిపించకపోవడం వలన దానిని ఉద్దేశించి స్పష్టంగా చెప్పాలి కదా! అదే (ఆ స్పష్టతే) అక్కడ వస్తుంది అని మనోధ్రువ వంక చేయి చూపారు. ఆ తరువాత ఒక్క క్షణం ఆగి గాయత్రీ మంత్రాన్ని ఆరు సార్లు పిల్లలకి చెప్పించు అని చెప్పారు.( రోజుకు 6 సార్ల? లేక వారానికి 6 సార్ల? అని స్వామి వారిని అడుగుదామని మనసులో వెంటనే శ్రీ సుబ్బరామయ్య సార్ గుర్తొచ్చి, మహాత్ముల దగ్గర అధిక ప్రసంగం పనికిరాదని ఆచరణకు వారే మార్గం చూపుతారు అనిపించి ప్రశ్నలు అడగలేదు)

తరువాత స్వామి వారు వేరే వాళ్ళతో మాట్లాడుతూ ఉంటే నేను మరొక చిన్న ప్రశ్న స్వామి అని అడిగి మా నాన్నగారి అనారోగ్యం గురించి చెప్పాను. స్వామి వారు ఒక్క క్షణం మౌనం వహించి చెప్పినదానికి ఆలకించి వారి అనుగ్రహం ఉన్నట్లు తల ఊపారు. ఇంకేమీ మాట్లాడలేదు. నేను నాకు ఉన్న సమస్యలను ఆయనకి చెప్పుకోవడమే ఒక గొప్ప భాగ్యంగా భావించి, అలౌకిక ఆనందంలో ఉన్నాను. నాకు ఇంతటి భాగ్యం కలిగిందా? కంచి పెద్ద స్వామి దర్శనం నాకు కలిగిందా? ఇది నిజమా! కలా? అన్న ఆలోచనతో ఉలిక్కిపడి నిద్ర లేచాను.

సమయం చూస్తే తెల్లవారుజామున నాలుగున్నర గంటలు. ఆ అపార కరుణా సింధు, అనంత ప్రేమ మూర్తి కీర్తిని ఏమని వర్ణించగలము?

## పిలిచిన పలికే దైవం

పిల్లల చదువు గురించి, క్రమశిక్షణ గురించి 2 వారాల క్రితం నా భార్య వాళ్ళని మందులిస్తుంటే మా అమ్మ నాన్న మేము పిల్లలకి చెప్పే విధానం బాగాలేదని చాలా బాధ పడ్డారు. పిల్లల్ని కొట్టకుండా చెప్పండి అని చెప్పారు. అప్పుడు ఇంట్లో కొంచెం ఇబ్బందికర వాతావరణం ఏర్పడింది. నేను స్వామి వారి పటం ముందు కూర్చుని ఏమి చేయాలో తెలియని అభాగ్యులము మీరే మా యందు దయ తలచి నడిపించాలి తండ్రి అని ప్రార్థించాను.


అలాగే నేను సైన్స్ గురించి (విజ్ఞాన వీచికలు ప్రేరణతో) రక రకాల పుస్తకాలు చదివి, చదివిన విషయాలు సమన్వయం చేసుకోలేక, ఇంకా పూర్తిగా చదవే సమయం లేక, ఆఫీస్ వర్క్, personal work balance చేయలేక మనసు confusion స్టేట్ లో ఉంది. స్వామి ఇవన్నీ నేను చేయలేను, ఈ శనివారం మొత్తం మీ సేవలో ఉంటాను. మీరే నన్ను శుభ్ర మార్గంలో నడిపించాలి అని ప్రార్ధించాను.అలానే శని వారం మొత్తం స్వామివారి సన్నిధిలో ఉండే భాగ్యం కలిగింది. శ్రీ స్వామివారి సన్నిధిలో ఉండి సేవ చేస్తే కంచి పెద్ద స్వామి (నాకిప్పటి వరకు కంచి మఠానికి వెళ్లే భాగ్యం కూడా కలగలేదు) దర్శనమిచ్చి నా కష్టాలను విని అనుగ్రహించడం ద్వారా అందరి మహాత్ముల రూపంలో (శ్రీ స్వామి) బాబానే ఉన్నారని మాస్టర్ గారు చెప్పిన మాట అక్షర సత్యం అనిపిస్తుంది. అలానే మన కష్టాలను మనఃస్ఫూర్తిగా స్వామివారికి విన్నవించు కుంటే పిలిచిన పలికే దైవం అనిపిస్తుంది...

**ఓం నారాయణ - ఆది నారాయణ**

సాయి తనకు 24-26 నవంబర్ 2021 లలో శ్రీ సార్ ప్రసాదించిన స్వప్న దర్శనాలను ఇలా వివరిస్తున్నాడు.








శ్రీ సుబ్బరామయ్య సార్ ఈ మూడు రోజులు వరుసగా స్వప్న దర్శనం ప్రసాదించారు. అయితే ఈ మూడు రోజుల దర్శనాలు శ్రీ సార్ హెచ్చరికకు ప్రతిబింబాలు. శ్రీ సార్-దైవం పట్ల కాక, విషయాల వెనుక బాగా పరిగెడుతున్న నాకు శ్రీ సార్ దివ్యత్వంతో, అద్భుతంమైన భోధనాదక్షతతో హెచ్చరిక.

ఈమధ్య ప్రతిరోజు రాత్రి టీవీ, అప్పుడప్పుడు ఇంటర్నెనెట్ చూసి పడుకోవటం అలవాటయింది. November 24 వ తారీకు స్వప్న దర్శనం: ప్రసాద్కు "చేస్తాను" అని చెప్పిన "ఆనంద ఆశ్రమం పుస్తక" పని రాత్రి చేసి, వేరేవి చూడక పడుకోవడం జరిగింది.

తెల్లవారుజామున రూమ్ లో శ్రీ సార్ ఉన్నారు. ఫో ఫో అని లోపలనుండే సార్ నన్ను అరుస్తున్నారు. లోపలికి వెళ్లే సాహసం లేక బయట బయటే శ్రీ సార్ కు క్షమాపణలు చెప్పుకుంటూ, ఏదో పని చేస్తూ గడిపాను. తర్వాత మెలుకువ వచ్చింది.

25 వ రాత్రి కూడా వద్దనుకుంటూనే శ్రీ సార్ హెచ్చరించినది గుర్తు ఉండి కుడా ఏవేవో చూసి పడుకోవటం జరిగింది. తెల్లవారుజామున సార్ దర్శనం. రూమ్ లో ఉన్నారు. అచ్చట సార్ దర్శనం చేసుకున్నాను. నన్ను చూసి పలకరించి, ఇప్పుడు కొంచెం బాగా ఉన్నాడు అన్నారు. మరల తర్వాత నేను శ్రీ సార్ దర్శనానికి వెళ్లాను ఇంట్లోకి. ఎంతో నీరసంగా అనారోగ్యంగా కూర్చుని- పడుకుంటున్నారు. నేను బయట నుంచి

నమస్కరించి, లోనికి వెళ్ళినది కనబడుతూనే ఉంది. మాటలేక సైగ తోనే పలకరించారు. తర్వాత స్వప్నం మరుగైమ్ది.

నా దుష్ట సంస్కారాలను దగ్ధం చేయటంలో, శ్రీ సార్ కు గల శ్రద్ధ-కరుణ అపారం. నిన్నటి స్వప్న దర్శనంలో నా దుష్కర్మను, దుష్ట సంస్కారాలను పొమ్మన్న శ్రీ సార్, ఈరోజు వాటిని తనపైకి తీసుకోని హరిస్తూ ఉన్నారని అనిపించింది.

మరురోజు 26న మరలా శ్రీ సార్ దర్శనం. అందులో శ్రీ సార్ నా తప్పు ఎరుక పరుస్తూ, నా బలహీనతలను శ్రీ సార్ కు నివేదించుకొనేలా చేశారు, ఆ అనంత కరుణామయుడు.

ఆ స్వప్నంలో సార్ వాళ్ళ ఇంట్లో చాలామంది ఉన్నారు. అన్నం తింటూ అమ్మగారు ముందు రూమ్ లో కనపడ్డారు. శ్రీ సార్ కోసం వేచి ఉంటు, సమాధి వద్దకు సాయిమాస్టర్ నిలయంకు వెళ్లాను. సమాధికి ప్రదక్షిణాలు చేస్తూ ఏదో తగిలేసరికి, తర్వాత శ్రీ సార్ కోసం సార్ వాళ్ళ ఇంటి వెనుక వైపు నుండి వెళుతుంటే ఆశ్చర్యంగా శ్రీ సార్ దర్శనం అచ్చట అయింది. శ్రీ సార్ దయతో అప్పుడే బయటకు వచ్చారు. తెల్ల పంచె, కండువాలో ఉన్నారు. బయటకు వచ్చి, వెనుక అరుగు మీద కూర్చున్నారు. నేను నమస్కరించి శ్రీ సార్ తో ఎదో మాట్లాడాలని “ఇప్పుడే నెల్లూరు నుండి వచ్చానని, మీ దర్శనం కోసం చూస్తునాను” అని చెప్పాను. “నన్ను కలవకుంటే ఏమి ? నా దర్శనంతో నీకు పని ఏమి ?” అన్నారు. శ్రీ సార్ మాటలతో చమటలు పట్టి (కళ్ళు తెరుచోకొని) భయంతో “ఈమధ్య సందు

దొరికితే ఇంద్రియ లోలత్వం లో గడుపుతున్నానని, మీ మీద దృష్టి ఉండట్లేదని" బాధతోనే నివేదించు కోవడం జరిగింది.

శ్రీ సార్ ఏమి మాట్లాడలేదు. మరలా అదృశ్యమయ్యారు. నేను శ్రీ సార్ ఎక్కడ ? అని మరలా చెప్పుకుందామని, వారిని వెతుకుతూ సాయి మాస్టర్ నిలయానికి కు వెళ్లాను. రూమ్లో ఉన్నారని ఎవరో చెబుతుంటే వెళ్ళితే అక్కడ ప్రక్కన శ్రీ దర్గాస్వామి కనపడ్డారు. ఇంకా లోపలికి వెళ్ళినా సార్ కనపడలేదు. కల అంతరించింది.

శ్రీ సార్ భౌతికంగా ఉండేటప్పుడు "వాళ్లు ఉండేదాన్ని బట్టి గదయ్యా - మనం ఉండేది" అన్నరితి శ్రీ సార్ availability మరియు response ఒక్కొక్కప్పుడు ప్రస్పుటంగా ఉండేది. ఇప్పటికీ అట్లే అని తెలిపారు, ఆ కరుణా మూర్తి. శ్రీ సార్ దర్శనం వారి అనుమతి లేనిదే లభ్యం కాదనీ, వారి కృపతో మాత్రమే దర్శన-సంగత్యం-సంభాషణ- ఆశీస్సులు సంభవించవలసినదే అని, మరోసారి ప్రస్ఫుటంగా తెలియచేసారు. శ్రీ హెచ్చరించిన సవరణ, ఆచరణలో మార్పు తీసుకురమ్మని, ఇట్లే ఎల్లప్పుడూ నన్ను కనిపెట్టి వారి సుభ్రమార్గంలో నడపమని ప్రార్థిస్తున్నాను.
December 4 వ తారికున ఉదయం ఇంటి హడావిడిలో అందరం ఉమ్తామని పిల్లల్ని Saturday పిల్లలపూజకు మారీన (కొత్త) ఇంట్లో join కమ్మన్నాను. పూజలో ప్రసాదు పోలయ్య తాత గారి దర్శనం చేయించాడు. కొద్ది రోజుల క్రితమే ఇల్లు shifting ఆలోచన వచ్చాక శ్రీ సార్ "ఈ ఇంటికి యజమానిని నేనే" అని పూర్వం ఇచ్చిన కల స్మరించి కొత్త ఇంట్లో కూడా వారిని ఆహ్వానించినట్లు భావించాను. ఈ మొదటి రోజు ఇచ్చటి పుజలోనే

పోలయ్య తాతగారిని దర్శనం చేయించడం వారి రూపంలో శ్రీ సార్ రావటం లా అనిపించింది. ఎప్పుడో ఫ్లాష్ అయిన భావానికి అనుభవం ద్వారా జవాబుచెప్పారు అనిపించింది.

శ్రీ సార్ ఫోటో ఉన్న పుస్తకాన్ని రోజూ ప్రక్కన పెట్టుకొని పడుకోవటం అలవాటు. ఈ మధ్య ఇంటి ఒనేర్ ఇల్లు ఉన్నత్తూమ్ది కాళీ చేయమనటం, కాళీ చేసాక కూడా వాళ్ళ ఇంటి రిపేర్ విషయమై మాట్లాడనీయక - గొడవలో చిక్కుకోవటం జరిగాయి. ఒక రోజు (December 10న) ఉదయమే మెలుకువ వచ్చేసి శ్రీ సార్ తో (పుస్తకాంలో ఉన్న శ్రీసార్ ఫోటోతో) “రోజు ప్రక్కన పాడుకుంటారు. నా సంగతి చూడద్దా ? మరీ దారుణంగా తయారు అయ్యింది. ఆలోచన వలయంలో చిక్కుకు పోయను. మీరు ప్రక్కనే ఉండి ఏమి చేస్తున్నారు ? అనుకోగానే శ్రీ సార్ మాట (ఆత్మలో) “నన్ను ప్రక్కన పెట్టుకొని నీవు ఆలోచన చేస్తుంటే అది నా తప్పా ? లేక నీ తప్పా ?” అన్నారు. శ్రీ సార్ నిరంతరం తోడుఉండి నడిపిస్తున్నారని సంతోషమే అయినా, వారిని చూడటం (గుర్తించడం) మాని (పిచ్చి పిచ్చి) ఆలోచనలు చేయటం తప్పు అని శ్రీ సార్ శైలిలో చెప్పారు, నిత్య సత్యులు శ్రీ సార్.

శేషయ్యకు (సార్ వాళ్ళ అబ్బాయికి) కరోనా వచ్చిందని (2021 ఎండాకాలం) శేషుకృష్ణ బాధపడిన రోజు రాత్రి కలలో శ్రీ సుబ్బరామయ్య సార్ కనపడి “బాధపడకు తగ్గిపోతుంది” అన్నారు. కాలాంతరంలో అలానే జరిగింది.

ప్రసాద్ ప్రతిరోజూ ఉదయం తన కొడుకు భరద్వాజను కృష్ణా నదిలో ఈత నేర్పించటానికి తీసుకు వెళ్ళేవాడు. ఒకరోజు భరద్వాజ నిద్రపోతూ ఈతకు రానని చెప్పాడు. ప్రసాద్ 'రోజూ వెనకబడి ఇంతగా చూస్తున్నా వీడు రావట్లేదు' అని బాధపడుతుండగా సుబ్బరామయ్య సార్ శ్రీ మాస్టారి బోధామృతంలో "mental imbalance కి కారణం నాలోని కామమే కారణం" అన్నా మాట గుర్తు వచ్చి పోలయ్య స్వామి దర్శనం చేసుకున్నాడు. ఆ రోజు పిల్లల పూజలో అందరికీ పోలయ్య స్వామి దర్శనం చేయించాడు. ఆ రోజు సాయంత్రం సాయి సుబ్రహ్మణ్యం ఫోన్ చేసి వాళ్ళు క్రొత్త ఇంట్లోకి మారారు. అతని మనస్సులో మహనీయుల దర్శనం అయితే బాగుండును అనుకున్నాడు. ఆ రోజు పోలయ్య స్వామి రూపంలో అతని మనస్సులోని కోరిక నెరవేరింది. అప్పటికి గానీ ప్రసాద్ కి అర్థం కాలేదు : భరద్వాజను రాకుండా చేయటం ద్వారా పోలయ్య స్వామి దర్శనం అవ్వటం, ఆ విధంగా సాయి సుబ్రహ్మణ్యం కోరిక తీర్చటం చూస్తే సార్ నిత్యసత్యులై ప్రసాద్ ను మంచి మార్గంలో నడిపిస్తున్నారు.

ప్రసాద్ 17th డిసెంబర్ ఉదయం కృష్ణా నదిలో ఈతకు వెళదామనుకున్నాడు. కానీ ఇంట్లో కూరగాయలు లేవని గుర్తు వచ్చి రైతు మార్కెట్ వెళ్లి త్వరగా వద్దామనుకున్నాడు. కానీ చివర్లో డబ్బులు అయిపోయిన తర్వాత ఫోన్ పే లో పే చేద్దామని 100 రూపాయల కూరగాయలు తీసుకున్నాడు. కానీ ఫోన్ పే లో సర్వర్ స్లో గా ఉండటం వల్ల దాదాపు 25 నిమిషాల పాటు ఫోన్ పే లో పే చెయ్యటం కుదరలేదు. అందువల్ల కృష్ణా నదికి వెళ్ళలేదు. ఇంట్లోనే ఉన్నాడు. అప్పుడే తన పిల్లవాడు భరద్వాజ ఇంగ్లీష్ పరీక్షకు ప్రిపేర్ అవుతూ టెన్సెస్ లో సందేహాలు ఉంటే

ప్రసాద్ వాటిని నివృత్తి చేసాడు. ఈ సంఘటన జరుగుతున్నప్పుడు ప్రసాద్ కు సార్ ఎంత దయామయులో, తన ధర్మం (పిల్లవాడికి చదువు చెప్పటం) నెరవేర్చేటట్లు చేస్తున్నారనిపించింది.

## మహాత్ముల వాక్యాలు

**సార్ స్కూల్ ప్రారంభోత్సవం అప్పుడు శ్రీ సార్ ఇచ్చిన సందేశం: [ఎవరికి కోసం చెప్పారో మేము subheading పెట్టాము కానీ సార్ ఆలా చెప్పలేదు]**

**ఉపాధ్యాయుడికి:**

ముందు **అయ్యవారు** చదువుకుని పోవాలి. పుస్తకంలో ఏ పేజీ ఈ రోజు చెప్పాలో చదువుకుని పోవాల. దాన్ని ఎట్లా చెప్పాలి అనేది ప్లాన్ చేసుకుని వెళ్ళాలి. అట్లా  చేసుకుని పొతే సిన్సియర్ గా చదివి మనస్సులో ఒక భావన పెట్టుకుని పొతే successful గా చెపుతాడు. ఏం లేకుంటే మన పనులు చూసుకుంటూ ఆ టైం వచ్చినప్పుడు పుస్తకాలు చంకన పెట్టుకుని పోతే అంత మాత్రమే ఉంటుంది. అయ్యవారు పుస్తకాలు పిల్లకాయలు ఒకసారి చదివితే 10 మార్లు చదవాలి. అట్లాంటి అయ్యవారు అయితేనే సక్సెస్ఫుల్ అవుతాడు. లేకుంటే ఏం లాభమూ లే! రాక రాక మనం చదువుకునేటప్పుడు కూడా అయ్యవారు ఇంట్లో ఎంత కృషి చేశాడు ఆ పాఠం మీద ఇంటెలిజెంట్ స్టూడెంట్ కి తెలిసిపోతుంది - వీడు టైం వెళ్లబుచ్చేవాడా లేకపోతే చెప్పేవాడా అనేది ఎలా తెలుస్తుంది? ఎట్లా తెలుస్తుంది అంటే అంత మాత్రం ఇంటిలిజెంట్ పిల్లకాయలు ఉండకుండా ఉండరు 30మందిలో ఒకళ్ళిద్దరైనా ఉంటారు అట్లాంటి వాళ్ళు.

**విద్యార్థికి:**

**పిల్లవాడు** ఇక్క స్కూల్ లో చెప్పింది విని ఇంటికి వెళ్లి చూసుకోవాలి. అదిగానీ వాడు చేస్తుంటే ఏమి చెప్పినారు అని ఒక టూరి కూర్చుని

ప్రశాంతంగా వాడు రివ్యూ చేసుకుంటే చాలు. ఏదో పోతున్నాము, బడికి వస్తున్నాము, బడికి పోతున్నామంటే పెద్ద కిరీటం కాదు. ఇంటికి వస్తే వాడు పుస్తకాలు ముందు వేసుకుని కూర్చోవాలి.

**పేరెంట్స్ (తలిదండ్రులు):** చదువుతున్నాడా లేదా చూస్తే చాలు. వీడు చదువుతున్నాడా లేదా పుస్తకాలు ముందేసుకుని కూర్చుని ఉన్నదా లేదా అని చూస్తే చాలు.

**వాలంటీర్స్ మరియు management** బాధ్యత: భావన సరిగ్గా ఉంటె మీరు ఏం చేయకపోయినా ఫర్వాలేదు. ముందు భావన ఉండాలి కరెక్ట్ గా. ఎలాంటి భావనంటే పిల్లాడికి బాగా రావాలా పిల్లవాడికి చదువు రావాల అనేటటువంటి భావాలు ఉండాల. లోపల ఉంటే దానికి తగ్గట్లుగా వీడు ప్రవర్తిస్తాడు. అది లేకుండా ఉంటే ఏమీలే! అక్కడకి పోవటం, కధలు చెప్పడం, హిహిహి పకపకపక నవ్వటమూ, రావటమూ అంతే!

**చివరి వాక్యము:**

పిల్లవాడికి మనం చెప్పాల, చెప్పేది వాడికి ఉపయోగపడాల అనేటటువంటి భావన ఉండాల టీచర్ కి. అది ఉంటే వాడు ఏదైనా చెప్తాడు. ఏదైనా మాట్లాడుతాడు సరేగానీ ఆ భావనే లేకుంటే లాభం లేదు.

**--------- సద్గురు దేవా శరణం శరణం ---------**